నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 13 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 13, 2023 | KARIMNAGAR | పేజీలు : 8 PAGES

## ఆయిల్ పామ్ సేద్యం..
# ఆదాయం ఘనం



సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో రైతు ఎర్రం వెంకట్రాజం పొలంలో నాటిన ఆయిల్ పామ్ మొక్కలు

- పెట్టుబడి తక్కువ.. రాబడి ఎక్కువ
- ఒక్కసారి సాగుచేస్తే 30 ఏళ్ల దాకా దిగుబడి
- ఎకరానికి రూ.లక్షకుపైనే ఇన్‌కం
- సాగుకు సర్కారు ప్రోత్సాహం
- సిరిసిల్ల జిల్లాలో మూడు వేల ఎకరాలు సాగు లక్ష్యం
- ఇప్పటికే 2,275 ఎకరాల్లో పంట
- మిగతా 725 ఎకరాల టార్గెట్ పూర్తికి యంత్రాంగం అడుగులు

వాణిజ్య సేద్యం.. ఒక్కసారి మొక్కలు నాటితే 30 ఏండ్లపాటు సిరులు కురిపించే పంట.. ఆయిల్‌పామ్ సాగు దిశగా కర్షకలోకం కదులుతున్నది. సంప్రదాయ విధానాలతో లాభం లేదని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న నూనె జాతి ఆయిల్ పామ్ సాగు చేయాలని గత సర్కారు పిలుపు మేరకు చైతన్యవంతమైంది. తక్కువ పెట్టుబడి.. రాబడి ఎక్కువ వచ్చే పంట కావడం.. సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుండడం.. ముఖ్యంగా ఎకరానికి రూ.లక్షకుపైనే నికర ఆదాయం వచ్చే అవకాశముండడంతో సాగుపై ఆసక్తి చూపుతున్నది. సిరిసిల్ల జిల్లాలో 3వేల ఎకరాలు సాగు లక్ష్యం కాగా, ఇప్పటికే 2275 ఎకరాల్లో సాగైంది. మరో 725 ఎకరాలు వేస్తే టార్గెట్ పూర్తికానుండగా, ఉద్యానవనశాఖ వడివడిగా అడుగులు వేస్తున్నది.

..మధ్యపేజీలో

- రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ)

## గ్యాస్ ఈకేవైసీకి
# తొందరేం లేదు



కరీంనగర్: ఈకేవైసీ అప్‌డేట్ చేసుకుంటున్న ప్రజలు

- చివరి తేదీ అంటూ ఏమీ ఉండదు
- చివరి వినియోగదారు వరకు అప్‌డేట్
- స్పష్టం చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలు
- పుకార్లు నమ్మొద్దని అధికారుల సూచన

వివరాలు 2లో..

వంట గ్యాస్ కనెక్షన్లను తొందరగా అప్‌డేట్ చేసుకోవాలన్న ఆందోళనతో వినియోగదారులు ఏజెన్సీ కార్యాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఈ నెలాఖరు వరకే గడువు ఉందని పుకార్లు రావడంతో బారులు తీరి పడిగాపులుకాస్తున్నారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం రూ.500కే గ్యాస్ పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వినియోగదారులు ఈకేవైసీ చేసుకోవాలని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని మరో పక్క ఆయా కంపెనీల ఏజెన్సీలు స్పష్టం చేస్తున్నాయి. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని, అప్‌డేట్‌కు చివరి తేదీ అంటూ ఏమీ ఉండదని సూచిస్తున్నాయి.

- కరీంనగర్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ)



### కోరుట్ల ఎమ్మెల్యేకు జగిత్యాల ఎమ్మెల్యే వైద్యం

ఒకరు జగిత్యాల ఎమ్మెల్యే మాకునూరి సంజయ్ కుమార్.. మరొకరు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల.. ఇద్దరూ వృత్తిరీత్యా వైద్యులే. ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించిన వీరు మంగళవారం సాయంత్రం జగిత్యాలలో కలిశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆ తర్వాత కోరుట్ల ఎమ్మెల్యేకు జగిత్యాల ఎమ్మెల్యే ఐ టెస్ట్ చేశారు. స్పైన్ సర్జన్‌గా ఎంతో మందికి సేవలందించిన సంజయ్ కల్వకుంట్లకు వేలాది మందికి కంటి శస్త్ర చికిత్సలు చేసిన సంజయ్ కుమార్ ఇలా పరీక్షలు చేశారు.

- జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 12

# నిప్పు పెడితే ముప్పే

- కొయ్యకాలుకు కాల్చితే నేల సమతుల్యతకు విఘాతం
- భూసారంతోపాటు పంట దిగుబడులూ తగ్గే ప్రమాదం
- కలియ దున్నినా..సేంద్రియ ఎరువుగా మార్చినా ప్రయోజనం
- అగ్ని ప్రమాదాల వల్ల రైతుల ఆరోగ్యానికి హాని
- గడ్డిని సేంద్రియ ఎరువుగా మారిస్తే సిరుల పంట
- తద్వారా 70 శాతం తగ్గనున్న ఎరువుల వినియోగం

..మధ్యపేజీలో



